# ఏపీపీఎస్సీ గ్రూప్ 3 మెయిన్స్

## పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

### పేపర్ I : జనరల్ స్టడీస్

సమయం: 2 గంటల 30 నిమిషాలు గరిష్ఠ మార్కులు: 150

**1.** DNA ద్వికుండలి నిర్మాణాన్ని ప్రతిపాదించింది ఎవరు?

1) వాట్సన్ అండ్ క్రిక్ 2) విలియం హార్వే
3) ష్లెడెన్ అండ్ ష్వాన్ 4) లీవెన్ హుక్

**2.** టమాటాపండు ఎరుపు రంగులో ఉండేదుకు కారణమైన కణాంగం ఏది?

1) ల్యూకోప్లాస్ట్ 2) క్రోమోప్లాస్ట్ 3) క్లోరోప్లాస్ట్ 4) క్రొమాటిన్

**3.** కిందివాటిలో భూమిని శుభ్రపరిచే జీవులు ఏవి?

1) శైవలాలు 2) శిలీంద్రాలు 3) బ్యాక్టీరియా 4) ప్రొటోజోవా

**4.** టైఫాయిడ్ వ్యాధిని కలుగజేసే బ్యాక్టీరియా

1) సాల్మోనెల్లాటైఫీ 2) డిప్లోకాకస్ 3) మైక్రో బ్యాక్టీరియా 4) టైఫోనియా

**5.** కిందివాటిలో ప్రొటీన్లు అధికంగా కలిగిన మొక్క

1) కందులు 2) మినుములు 3) సోయాబీన్స్ 4) వేరుశనగ

**6.** పైత్యరసం రక్తంతో కలిసినప్పుడు వచ్చే వ్యాధి

1) కలరా 2) టైఫాయిడ్ 3) జాండీస్ 4) మశూచి

**7.** కిందివాటిలో మానవుడిలో ఉండే అవశేష అవయవం ఏది?

1) కాలేయం 2) ఉండుకం 3) ఆంత్రమూలం 4) క్లోమం

**8.** ఆరోగ్యవంతుడైన మానవుడిలో శ్వాసక్రియ నిమిషానికి ఎన్నిసార్లు జరుగుతుంది?

1) 15 2) 16 3) 17 4) 18

**9.** కాలేయంలో నిల్వచేసే విటమిన్లు ఏవి?

1) A 2) B12 3) E 4) అన్నీ

**10.** మూత్రపిండాలపై ఉండే గ్రంథి ఏది?

1) అవటు గ్రంథి 2) అధివృక్క గ్రంథి 3) పీయూష గ్రంథి 4) పార్శ్వఅవటు గ్రంథి

**11.** ఒక వస్తువుని చంద్రుడిపైకి తీసుకొని వెళ్తే

1) భారం మారదు 2) ద్రవ్యరాశి మారుతుంది
3) ద్రవ్యరాశి మారదు 4) ఏదీకాదు

**12.** నీటి బిందువు గోళాకారంగా ఉండటానికి కారణం

1) తలతన్యత 2) వాతావరణ పీడనం
3) భూమి గురుత్వాకర్షణ 4) నీటి స్నిగ్ధత

**13.** వాహనంలో ఉపయోగించే హైడ్రాలిక్ బ్రేకులు ఏ సూత్రం ఆధారంగా పని చేస్తాయి?

1) ఆర్కిమెడిస్ 2) బెర్నౌలీ
3) పాస్కల్ నియమం 4) న్యూటన్ మూడో నియమం

**14.** విద్యుత్ బల్బులో ఫిలమెంట్‌ను దేంతో తయారు చేస్తారు?

1) రాగి 2) ఇనుము 3) సీసం 4) టంగ్‌స్టన్

**15.** రేడియో కార్బన్ డేటింగ్‌తో వేటి వయసు కనుక్కోవచ్చు?

1) రాళ్లు 2) భూమి 3) శిలాజాలు 4) మృత్తికలు

**16.** 'అకౌస్టిక్స్' దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

1) ధ్వని 2) కాంతి 3) విద్యుత్ 4) ద్రవ్యరాశి

**17.** 'లాఫింగ్ గ్యాస్' అని దేన్ని పిలుస్తారు?

1) నైట్రిక్ ఆక్సైడ్ 2) నైట్రోజన్ డై ఆక్సైడ్
3) నైట్రస్ ఆక్సైడ్ 4) నైట్రోజన్ పెంటాక్సైడ్

**18.** వాయు వ్యాపన నియమాన్ని ప్రతిపాదించినవారు

1) డాల్టన్ 2) బాయిల్ 3) గ్రాహం 4) అవగాడ్రో

**19.** అత్యధిక తియ్యదనం కలిగి ఉన్న చక్కెర

1) సుక్రోజ్ 2) ఫ్రక్టోజ్ 3) లాక్టోజ్ 4) మాల్టోజ్

**20.** ప్రింటర్స్ ఇంకులో ఉపయోగించే కార్బన్ రూపాంతరం

1) లాంప్‌బ్లాక్ 2) చార్‌కోల్ 3) కార్బన్ బ్లాక్ 4) గ్రాఫైట్

**21.** ఆభరణాల తయారీకి బంగారంలో కలిపే లోహం ఏది?

1) జింక్ 2) సిల్వర్ 3) రాగి 4) ఇనుము

**22.** భారతదేశపు తొలి రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఏది?

1) ఆర్యభట్ట 2) భాస్కర – 1 3) ఇన్‌శాట్ 4) అప్సర

**23.** విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఎక్కడ ఉంది?

1) బెంగళూరు 2) అహ్మదాబాద్ 3) తిరువనంతపురం 4) హైదరాబాద్

**24.** కిందివాటిలో వైమానిక దళానికి సంబంధించిన అత్యున్నత ర్యాంకు

1) ఎయిర్ మార్షల్ 2) ఎయిర్ వైస్ మార్షల్
3) ఎయిర్ కమాండర్ 4) ఎయిర్ చీఫ్ మార్షల్

**25.** రావత్‌భట్ అణువిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

1) తమిళనాడు 2) గుజరాత్ 3) కర్ణాటక 4) రాజస్థాన్

**26.** క్లోనింగ్ ద్వారా జన్మించిన తొలి జీవి?

1) డ్యూయి 2) టెట్రా 3) స్పొటి 4) డాలీ

**27.** ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ECIL) ఎక్కడ ఉంది?

1) ముంబయి 2) మద్రాసు 3) హైదరాబాద్ 4) బెంగళూరు



www.eenadupratibha.net

**28.** ప్రస్తుతం మన దేశంలో ఉన్న పురాతన పారామిలటరీ దళం ఏది?

1) అసోం రైఫిల్స్
2) ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్
3) రాష్ట్రీయ రైఫిల్స్
4) సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్

**29.** కాంచన గంగా బయోస్ఫియర్ రిజర్వ్ ఎక్కడ ఉంది?

1) అసోం
2) సిక్కిం
3) మేఘాలయ
4) కేరళ

**30.** ఆపిల్ అనేది ఒక

1) మోటర్ సైకిల్ పేరు
2) ఫోర్త్ జనరేషన్ కంప్యూటర్
3) కంప్యూటర్ భాష
4) కంప్యూటర్ నెట్‌వర్క్

**31.** కింది ఏ ఉద్యమ కాలంలో దండియాత్ర జరిగింది?

1) సహాయ నిరాకరణ ఉద్యమం
2) శాసనోల్లంఘన ఉద్యమం
3) క్విట్ ఇండియా ఉద్యమం
4) హోంరూల్ ఉద్యమం

**32.** పత్రికా స్వేచ్ఛ పరిరక్షకుడిగా వర్ణించిన వ్యక్తి

1) విలియం బెంటింక్
2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ కర్జన్
4) చార్లెస్ మెట్‌కాఫ్

**33.** ప్రార్థనా సమాజం ఏ అంశంపై కృషి చేసింది?

1) బాల్య వివాహాలు, పరదా పద్ధతి నిషేధం
2) కుల నిర్మూలన
3) వితంతు పునర్వివాహం
4) అన్నీ

**34.** 'అభినవ భారత్' అనే విప్లవ సంఘాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) పంజాబ్
2) మహారాష్ట్ర
3) బెంగాల్
4) మద్రాస్

**35.** రామ్‌సే మెక్ డొనాల్డ్ కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?

1) 1930
2) 1932
3) 1934
4) 1933

**36.** రాజ్య సంక్రమణ సిద్ధాంతం ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యంలో చేరని సంస్థానం

1) సతార
2) సంబల్‌పూర్
3) గ్వాలియర్
4) నాగ్‌పూర్

**37.** ముస్లిం లీగ్‌ను ప్రారంభించింది ఎవరు?

1) మహ్మద్ అలీ జిన్నా
2) నవాబ్ సలీమ్ ఉల్లా
3) మౌలానా అబుల్ కలాం ఆజాద్
4) మహ్మద్ ఇక్బాల్

**38.** కిందివారిలో 1857 తిరుగుబాటు నాయకుడు కాని వారు ఎవరు?

1) అజీముల్లా
2) మాలవా అహ్మదుల్లా
3) ఖాన్ బహదూర్‌ఖాన్
4) పువాయిన్ రాజా

**39.** ఫ్రెంచివారి సహాయంతో హైదరాలీ ఆధునిక ఆయుధాగారాన్ని ఎక్కడ స్థాపించారు?

1) మైసూరు
2) శ్రీరంగపట్నం
3) దిండిగల్
4) బిందూర్

**40.** భారతదేశ మొదటి వైస్రాయ్ ఎవరు?
1) డల్హౌసీ 2) కానింగ్ 3) లిట్టన్ 4) లార్డ్ ఎల్గిన్

**41.** థియోసోఫికల్ సొసైటీని ఎప్పుడు స్థాపించారు?
1) 1870 2) 1875 3) 1880 4) 1892

**42.** రాడికల్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షులు ఎవరు?
1) జె.పి. నారాయణ్ 2) ఎం.ఎన్. రాయ్ 3) లాలా హరదయాల్ 4) వి.డి. సావర్కర్

**43.** ఫైరజీ రైతు ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?
1) బెంగాల్ 2) దక్షిణ భారతదేశం 3) గుజరాత్ 4) మధ్యప్రదేశ్

**44.** భారత జాతీయ కాంగ్రెస్‌కు మొదటి భారతీయ మహిళా అధ్యక్షురాలు ఎవరు?
1) విజయలక్ష్మి పండిట్ 2) సుచేత కృపలానీ
3) రాజ్‌కుమారి అమృత్‌కౌర్ 4) సరోజినీ నాయుడు

**45.** బాల్యవివాహాలను నిషేధిస్తూ 'శారదా చట్టం' ను ఎప్పుడు రూపొందించారు?
1) 1929 2) 1930 3) 1936 4) 1942

**46.** భారతదేశంలోని అగ్ని పర్వత దీవి ఏది?
1) నార్కొండమ్ 2) న్యూమూర్ 3) పాంబన్ 4) రామేశ్వరం

**47.** ద్వీపకల్ప పీఠభూమికి ఈశాన్యంలో ఉన్న కొండలు ఏవి?
1) మిష్మి 2) రాజమహల్ 3) ఆరావళి 4) మైకాల్

**48.** పశ్చిమ తీరం వెంబడి కురిసే వర్షపాతం ఏ రకానికి చెందింది?
1) చక్రవాత 2) సంవహన 3) పర్వతీయ 4) రుతుపవన

**49.** రబ్బరు పంట విషయంలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) తమిళనాడు 3) కేరళ 4) జమ్మూ కశ్మీర్

**50.** 'దాల్' సరస్సు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) జమ్మూ 3) జైపూర్ 4) ఉదయ్‌పూర్

**51.** సెక్యూరిటీ పేపరు మిల్లులు ఎక్కడ ఉన్నాయి?
1) నాసిక్ 2) బెంగళూర్ 3) హోషంగాబాద్ 4) నేపానగర్

**52.** దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన 'మధురై' ఏ నది ఒడ్డున ఉంది?
1) కుందా 2) పెరియార్ 3) వైగై 4) కావేరి

**53.** ఆంధ్రప్రదేశ్‌లో మామిడి పండ్ల ఉత్పత్తిలో ఏ జిల్లా ప్రథమ స్థానంలో ఉంది?
1) కృష్ణా 2) గుంటూరు 3) చిత్తూరు 4) ప్రకాశం

**54.** పాలకొండలు ఎక్కడ ఉన్నాయి?
1) నెల్లూరు 2) చిత్తూరు 3) కడప 4) కర్నూలు

**55.** బొర్రా గుహలు ఏ జిల్లాలో ఉన్నాయి?
1) విజయనగరం 2) విశాఖపట్నం 3) శ్రీకాకుళం 4) తూర్పు గోదావరి

www.eenadupratibha.net

**56.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అతి పొడవైన నది

1) కృష్ణా 2) కావేరి 3) తుంగభద్ర 4) గోదావరి

**57.** తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?

1) చార్నకైట్ 2) ఖొండాలైట్

3) ఇసుక 4) చార్నకైట్, ఖొండాలైట్

**58.** సూర్యలంక బీచ్ ఏ జిల్లాలో ఉంది?

1) గుంటూరు 2) ప్రకాశం 3) నెల్లూరు 4) విశాఖపట్నం

**59.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి?

1) కృష్ణా 2) అనంతపురం 3) కడప 4) చిత్తూరు

**60.** ఇనుము ఉత్పత్తిలో ప్రథమస్థానంలో ఉన్న జిల్లా?

1) అనంతపురం 2) శ్రీకాకుళం 3) విజయనగరం 4) కృష్ణా

**61.** భారతదేశ కోస్తా తీరంలో ఎంత భాగం తుపానులు, సుడిగాలులు, సునామీలకు గురవుతోంది?

1) 5700 కి.మీ. 2) 6000 కి.మీ. 3) 5200 కి.మీ. 4) 4800 కి.మీ.

**62.** విపత్తు ఒక సంఘటన దాని ఫలితం

1) విస్తృత జననష్టం 2) జీవనోపాధి నష్టం 3) ఆస్తి నష్టం 4) అన్నీ

**63.** భూకంపాలు సంభవించే వీలున్న ప్రాంతాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఎన్ని మండలాలుగా విభజించింది?

1) 5 2) 6 3) 7 4) 8

**64.** కిందివాటిలో విపత్తు నిర్వహణలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ ఏది?

1) జాతీయ పోలీసు అకాడమీ 2) అటవీ పరిశోధన సంస్థ

3) జాతీయ పోషకాహార సంస్థ 4) జాతీయ అగ్నిశమన అకాడమీ

**65.** Cyclone అనే మాట Cyclos అనే దాని నుంచి వచ్చింది. ఆ మాటకి అర్థం

1) తుపాను 2) పాముచుట్ట 3) సునామీ 4) కింది భాగం

**66.** ఏ దేశంలో సాధారణంగా భూకంపాలు సంభవించవు?

1) చిలీ 2) పాకిస్థాన్ 3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

**67.** ప్రపంచ విపత్తుల్లో కరవు / క్షామాలు, సంబంధిత విపత్తులు ఎంత శాతం ఉంటాయి?

1) 18% 2) 19% 3) 20% 4) 21%

**68.** విపత్తు ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు

1) లక్ష్య స్పష్టత 2) సరళత 3) ఆచరణ క్షమత 4) అన్నీ

**69.** 'రింగ్ ఆఫ్ ఫైర్' దేనికి సంబంధించింది?

1) పసిఫిక్ మహాసముద్రం 2) హిందూ మహాసముద్రం

3) అట్లాంటిక్ మహా సముద్రం 4) అరేబియా మహాసముద్రం

**70.** కిందివాటిలో దేని వల్ల భారతదేశ ఉపఖండం ఎక్కువగా హాని కలిగేందుకు అనుకూలంగా ఉంది?

1) తుపానులు 2) కరవులు 3) భూకంపాలు 4) అన్నీ

www.eenadupratibha.net

**71.** 'చిప్కో, అప్పికో' ఉద్యమాలను దేనికి వ్యతిరేకంగా చేశారు?

1) అటవీకరణం
2) జంతువుల వేట
3) అడవులను నరికివేయడం
4) ఏదీకాదు

**72.** హరడ్ – డోమర్ వృద్ధి నమూనా ఏ ప్రణాళికకు సంబంధించింది?

1) 4వ
2) 3వ
3) 2వ
4) మొదటి ప్రణాళిక

**73.** మొదటిసారిగా 'నిరంతర ప్రణాళిక' అనే భావనను ఎవరు ప్రవేశపెట్టారు?

1) లక్డావాలా
2) గున్నార్ మిర్డాల్
3) మహలనోబిస్
4) డి.ఆర్. గాడ్గిల్

**74.** WTO ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1995, జనవరి 1
2) 1994, జనవరి 1
3) 1948, జనవరి 1
4) 1993, జనవరి 1

**75.** "The Purchasing Power of Money" గ్రంథకర్త ఎవరు?

1) ఇర్వింగ్ ఫిషర్
2) కీన్స్
3) మార్షల్
4) రాబర్ట్‌సన్

**76.** మల్హోత్రా కమిటీని దేనిపై ఏర్పాటు చేశారు?

1) బ్యాంకింగ్ రంగం
2) బీమారంగం
3) పన్ను సంస్కరణలు
4) అన్నీ

**77.** జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2005
2) 2006
3) 2004
4) 2009

**78.** గ్రామీణ పరపతికి శిఖరాగ్ర వ్యవస్థ

1) RBI
2) SBI
3) NABARD
4) ICICI

**79.** SIDBI ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) దిల్లీ
2) లఖ్‌నవూ
3) చండీగఢ్
4) భోపాల్

**80.** అపరిమిత చట్టబద్ధ ద్రవ్యం అని దేన్ని అంటారు?

1) బ్యాంకు ద్రవ్యం
2) లోహ ద్రవ్యం
3) సమీప ద్రవ్యం
4) కాగిత ద్రవ్యం

**81.** భారత రాజ్యాంగానికి ప్రథమ సవరణ జరిగిన సంవత్సరం

1) 1950
2) 1951
3) 1953
4) 1955

**82.** భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులు ఏ భాగంలో ఉన్నాయి?

1) I
2) III
3) IV
4) X

**83.** భారత లోక్‌సభ మొదటి స్పీకర్ ఎవరు?

1) ఎం. అనంతశయనం అయ్యంగార్
2) జి.వి. మౌలాంకర్
3) జీఎంసీ బాలయోగి
4) నీలం సంజీవరెడ్డి

**84.** భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు సిఫార్సు చేసింది

1) మౌంట్‌బాటన్ ప్రణాళిక
2) క్రిప్స్ మిషన్
3) క్యాబినెట్ మిషన్ ప్రణాళిక
4) భారత ప్రభుత్వ చట్టం – 1935

**85.** హైకోర్టు జడ్జీల పదవీ విరమణ వయసు ఎన్ని సంవత్సరాలు?

1) 58 2) 60 3) 62 4) 65

**86.** రాజ్యసభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య ఎంత?

1) 238 2) 250 3) 280 4) 300

**87.** చట్టం ద్వారా శిక్షపడిన వ్యక్తులకు రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌ను అనుసరించి రాష్ట్రపతి క్షమాభిక్ష పెట్టవచ్చు?

1) 62 2) 63 3) 70 4) 72

**88.** కిందివాటిలో స్టాఫర్డ్ క్రిప్స్ దేనిలో సభ్యుడు?

1) కన్సర్వేటివ్ పార్టీ 2) లిబరల్ పార్టీ 3) లేబర్స్ పార్టీ 4) ఏదీకాదు

**89.** ద్రవ్య బిల్లుకు సంబంధించి రాజ్యసభ అధికారం

1) మార్చవచ్చు 2) తిరస్కరించవచ్చు

3) నిలిపివేయవచ్చు 4) దానిపై ఏ అధికారం లేదు

**90.** ఉచిత న్యాయ సహాయం అందించే అధికరణం

1) ఆర్టికల్ 43A 2) ఆర్టికల్ 39A 3) ఆర్టికల్ 31A 4) ఆర్టికల్ 31B

**91.** ఇంద్రసహాని కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు ఎంత శాతం అని పేర్కొంది?

1) 55% 2) 50% 3) 60% 4) 70%

**92.** ప్రాథమిక విధులను ఏ సవరణ ద్వారా పొందుపరిచారు?

1) 25 2) 44 3) 42 4) 24

**93.** పౌరసత్వ చట్టం ఏ సంవత్సరంలో వచ్చింది?

1) 1955 2) 1950 3) 1952 4) 1954

**94.** భారత రాజ్యాంగాన్ని 'సహకార సమాఖ్య'గా వర్ణించింది ఎవరు?

1) ఐవర్ జెన్నింగ్ 2) గ్రాన్‌విల్లే ఆస్టిన్ 3) కె.సి. వేర్ 4) వేల్ అండ్ ఫిలిప్స్

**95.** కోవారెంటో అంటే?

1) బంధీ ప్రత్యక్ష 2) అధికార పృచ్ఛ 3) పరమాదేశ 4) ఉత్ప్రేషణ

**96.** కిందివాటిలో పర్యావరణంలో అంతర్భాగంగా ఉండేవి

1) వాతావరణం 2) జలావరణం 3) ఆశ్మావరణం 4) అన్నీ

**97.** గ్రీకుల నమ్మకం ప్రకారం భూ వనరులు దుర్వినియోగం చేసేవారిని శిక్షించే న్యాయ దేవత ఎవరు?

1) తిమిస్ 2) క్యుపిడ్ 3) యొనెటా 4) గైయా

**98.** కిందివాటిలో భౌమ ఆవరణ వ్యవస్థ కానిది ఏది?

1) ద్వీపాల ఆవరణ వ్యవస్థ 2) పర్వత ఆవరణ వ్యవస్థ

3) ఎడారి ఆవరణ వ్యవస్థ 4) డెల్టా భూమి ఆవరణ వ్యవస్థ

**99.** పర్యావరణ వనరుల క్షీణత అంచనాకు వ్యయ ప్రయోజన పద్ధతిని సూచించింది ఎవరు?

1) హిక్స్ – కాల్డార్ 2) పిగూ – మిల్

3) నీస్ – ఆయిర్స్ 4) బార్బియర్ – పెన్నీ

**100.** జీవ వైవిధ్యం అనే పదాన్ని తొలిసారి ప్రతిపాదించింది ఎవరు?

1) వాల్టర్ రొసెన్ 2) అలెన్ నీస్ 3) ఆర్.వి. ఆయిర్స్ 4) బార్బియర్

**101.** ఆరో ఆసియా – పసిఫిక్ మంత్రుల సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?

1) అమెరికా 2) చైనా 3) రష్యా 4) న్యూదిల్లీ

**102.** అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

1) డిసెంబరు 20 2) డిసెంబరు 23 3) డిసెంబరు 25 4) డిసెంబరు 31

**103.** ఎన్‌పీసీఐఎల్ ఏ ప్రాంతంలో అణువిద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది?

1) కొత్తగూడెం 2) కొవ్వాడ 3) తడ 4) ఆదిభట్ల

**104.** కృష్ణా నదీజలాల నిర్వహణ కోసం ఎవరి నేతృత్వంలో కొత్త కమిటీ ఏర్పాటైంది?

1) ఎ.కె. బజాజ్ 2) ఆర్.పి. పాండే 3) ప్రదీప్ కుమార్ శుక్లా 4) గోపాల కృష్ణన్

**105.** జాతీయ సుపరిపాలనా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) జనవరి 22 2) ఫిబ్రవరి 1 3) డిసెంబరు 25 4) సెప్టెంబరు 5

**106.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఏ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు?

1) పుణె 2) నాగ్‌పూర్ 3) ముంబయి తీరం 4) రాయ్‌గఢ్

**107.** ఇటీవల భారత్, చైనా మధ్య సరిహద్దు వివాదం నడుస్తున్న ప్రాంతం

1) ఆక్సాయ్‌చిన్ 2) నామ్కాచూ 3) డోక్‌లామ్ 4) లాంగ్‌రోలా

**108.** స్కోచ్ మొబిలిటీ స్వర్ణ పురస్కారం – 2016కు ఎంపికైన సంస్థ ఏది?

1) ఏపీఎస్ఆర్టీసీ

2) కోయంబత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్

3) టీఎస్ఆర్టీసీ

4) ఎంటీఎన్ఎల్

**109.** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎన్ని దేశాల ప్రజలకు ఈ – టూరిస్ట్ వీసా సౌకర్యం కల్పించింది?

1) 161 2) 172 3) 199 4) 299

**110.** అయిదో ఇండియా – అరబ్ భాగస్వామ్య సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?

1) దుబాయి 2) మస్కట్ 3) హైదరాబాద్ 4) సన

**111.** ఉత్తమ ఆవిష్కరణలు చేయడంలో ఆసియాలో తొలి స్థానంలో ఉన్న దేశం ఏది?

1) చైనా 2) కొరియా 3) జపాన్ 4) భారతదేశం

**112.** అంతర్జాతీయ మూగ జీవుల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) జనవరి 22 2) మే 14 3) జూన్ 18 4) డిసెంబరు 18

**113.** 7వ ఇండియా – మాల్దీవుల ద్వైపాక్షిక సైనిక విన్యాసాలను ఏ పేరుతో నిర్వహించారు?

1) EKUVERIN 2) ILAAMV 3) INUOMAL 4) MAINDL

**114.** భారతీయ జీవిత బీమా సంస్థకు నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) ఎస్.కె. రాయ్ 2) నిరూప్ నీలేకన్ 3) శారదాదేవి 4) వి.కె. శర్మ

**115.** దేశ్ భగత్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న క్రీడాకారుడు ఎవరు?

1) సందీప్ సింగ్ 2) రాహుల్ ద్రవిడ్

3) బైచూంగ్ భూటియా 4) మేరీకోమ్

**116.** ప్రజెంటేషన్ ఆఫ్ విజిటర్స్ అవార్డ్స్ – 2017కు ఎంపికైన తెలుగు వ్యక్తి ఎవరు?

1) విజయ్ చందర్ రావు 2) సురేంద్ర మూర్తి

3) పాండురంగా రావు 4) నరేష్ చంద్ర

**117.** అంతర్జాతీయ ద్రవ్య సంస్థ ఇటీవల ఏ ప్రాంతంలో దక్షిణాసియా శిక్షణ, సాంకేతిక సహాయ శాఖను ఏర్పాటు చేసింది?

1) హైదరాబాద్ 2) సింగపూర్ 3) ఢాకా 4) న్యూదిల్లీ

**118.** కోబ్రా గోల్డ్ మిలిటరీ విన్యాసాలు – 2017ను నిర్వహించిన దేశం?

1) భారత్ 2) రష్యా 3) చైనా 4) థాయ్‌లాండ్

**119.** హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఏరోస్పేస్ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సంస్థ?

1) బోయింగ్ 2) ఎయిర్‌బస్ 3) బోయ్‌బార్ డైయిర్ 4) రాక్‌హిడ

**120.** ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ సేనకు ముఖ్య అధికారిగా ఎవరు నియమితులయ్యారు?

1) ఆంటోనియో గుటెరస్ 2) నికోలస్ సర్కోజీ

3) జీన్ పియరీ లాక్రోయిక్స్ 4) లీమూవాన్ చాకో

**121.** పుస్తకం : పేజీలు : : పువ్వు : ?

1) కొమ్మలు 2) ఆకులు 3) రేకులు 4) వాసన

**122.** STUDENTను TNEDUTS గా రాస్తే SOURCESను ఏ విధంగా రాస్తారు?

1) SECRUOS 2) SCEROUS 3) SECOURS 4) SECROUS

**123.** 2, 5, 10, 17, 26, 37, ? ప్రశ్నార్థకం స్థానంలో వచ్చే సంఖ్య ఏది?

1) 48 2) 50 3) 49 4) 51

**124.**




ప్రశ్నార్థకం స్థానంలో వచ్చే సంఖ్య ఏది?

1) 81 2) 125 3) 216 4) 27

**125.** A, Bలు భార్యాభర్తలు. X, Yలు సోదరులు. X అనే వ్యక్తి A కుమారుడు అయితే B అనే వ్యక్తి Yకి ఏమవుతాడు?

1) సోదరుడు 2) సోదరి 3) నాన్న 4) చెప్పలేము

**(126 – 132)**

కింది సమాచారాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోండి.

ఒక కుటుంబంలో A, B, C, D, E, F అనే ఆరుగురు సభ్యులు కలిసి జీవిస్తున్నారు. ఈ ఆరుగురిలో A, C పెళ్లైన జంట. C కొడుకు B కానీ C, Bకు తల్లి కాదు. C సోదరుడు E. A కూతురు D. B సోదరుడు F.

**126.** Aకు ఎంతమంది పిల్లలు?

1) 4 2) 3 3) 2 4) 1

www.eenadupratibha.net

**127.** E భార్య ఎవరు?

1) B  2) A  3) F  4) నిర్ణయించలేం

**128.** కిందివారిలో ఎవరు పెళ్లైన జంట?

1) A, E  2) D, F  3) A, C  4) A, D

**129.** Dకు E ఏమవుతాడు?

1) చిన్నాన్న  2) సోదరుడు  3) నాన్న  4) నిర్ణయించలేం

**130.** B తల్లి ఎవరు?

1) E  2) D  3) F  4) A

**131.** ఈ కుటుంబంలో ఎంత మంది పురుషులు ఉన్నారు?

1) 4  2) 3  3) 2  4) 1

**132.** ఈ కుటుంబంలో ఎంత మంది స్త్రీలు ఉన్నారు?

1) 3  2) 4  3) 2  4) 1

**133.** 1995, ఫిబ్రవరి 8 బుధవారం అయితే 8–2–1994 ఏ వారం అవుతుంది?

1) సోమవారం  2) మంగళవారం  3) బుధవారం  4) గురువారం

**134.** మూడు సంఖ్యల నిష్పత్తి 3 : 4 : 6, వాటి లబ్ధాల మొత్తం 1944. వాటిలో చిన్న సంఖ్య ఏది?

1) 9  2) 6  3) 18  4) 12

**135.** మొదటి 50 సహజ సంఖ్యల సగటు

1) 12.25  2) 21.25  3) 25  4) 25.5

**136.** శ్రీకృష్ణ కమిటీ హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలనే కొన్ని వర్గాల డిమాండ్‌ను ఏ దేశంలోని నగరంతో పోల్చింది?

1) ఆస్ట్రేలియాలోని సిడ్నీ  2) బెల్జియంలోని బ్రసెల్స్

3) 1, 2  4) ఏదీకాదు

**137.** 2014, ఫిబ్రవరి 14న లోక్‌సభలో రాష్ట్ర పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టింది ఎవరు?

1) చిదంబరం  2) ఆంటోని

3) సుశీల్ కుమార్ షిండే  4) ఎవరూ కాదు

**138.** ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌కు సంబంధించి కిందివాటిలో ఏది వాస్తవం?

1) విద్యుత్ ఉత్పత్తి – ఏపీజెన్‌కో  2) విద్యుత్ సరఫరా – ఏపీట్రాన్స్‌కో

3) విద్యుత్ పంపిణీ – ఏపీడిస్కమ్  4) అన్నీ

**139.** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఎవరు?

1) పి.కె. మహంతి  2) టక్కర్  3) కృష్ణారావు  4) ఎవరూకాదు

**140.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని 'ప్రవేశిక' ఎన్నో భాగంలో ఉంది?

1) మొదటి  2) రెండో  3) మూడో  4) నాల్గో

**141.** నవ్యాంధ్రప్రదేశ్ మంత్రి మండలి తొలి సమావేశాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) విశాఖపట్నం  2) విజయవాడ  3) గుంటూరు  4) కర్నూలు

**142.** ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానున్న 'ఉర్దూ విశ్వవిద్యాలయం' శంకుస్థాపన ఎక్కడ జరిగింది?

1) విశాఖపట్నం 2) కర్నూలు 3) తూర్పు గోదావరి 4) అనంతపురం

**143.** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికారులకు స్థానికతను ఏ ఆర్టికల్ ద్వారా నిర్ధారిస్తారు?

1) 378 – B 2) 371 – B 3) 371 – A 4) 371 – D

**144.** కేంద్ర ప్రభుత్వం ఏపీలో పెట్టుబడులపై అదనంగా ఎంత శాతం సబ్సిడీని ప్రకటించింది?

1) 20% 2) 15% 3) 10% 4) 25%

**145.** శ్రీ సిటీ ఏ జిల్లాలో ఉంది?

1) చిత్తూరు 2) నెల్లూరు 3) కడప 4) కర్నూలు

**146.** రాష్ట్ర ప్రభుత్వ పన్నేతర వసూళ్లలో ఎక్కువ భాగం దేని ద్వారా లభిస్తుంది?

1) గనులు, ఖనిజాలు 2) వైద్య, ఆరోగ్యం 3) అడవులు 4) విద్య

**147.** ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం – 2014లో షెడ్యూళ్ల సంఖ్య

1) 12 2) 13 3) 14 4) 15

**148.** నవ్యాంధ్రప్రదేశ్ జనసాంద్రత ఎంత?

1) 304 2) 308 3) 312 4) 316

**149.** నవ్యాంధ్రప్రదేశ్‌లోని రెవెన్యూ మండలాల సంఖ్య

1) 570 2) 670 3) 770 4) 620

**150.** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుంది?

1) 6 లక్షలు 2) 6.3 లక్షలు 3) 7 లక్షలు 4) 7.3 లక్షలు

**సమాధానాలు**

1-1; 2-2; 3-2; 4-1; 5-3; 6-3; 7-2; 8-4; 9-4; 10-2; 11-3; 12-1; 13-3; 14-4; 15-3; 16-1; 17-3; 18-3; 19-2; 20-3; 21-3; 22-2; 23-3; 24-4; 25-4; 26-4; 27-3; 28-1; 29-2; 30-2; 31-2; 32-4; 33-4; 34-2; 35-2; 36-3; 37-2; 38-4; 39-3; 40-2; 41-2; 42-2; 43-3; 44-4; 45-2; 46-1; 47-2; 48-3; 49-3; 50-1; 51-3; 52-3; 53-1; 54-3; 55-2; 56-4; 57-4; 58-1; 59-3; 60-1; 61-1; 62-4; 63-1; 64-4; 65-2; 66-4; 67-1; 68-4; 69-1; 70-4; 71-3; 72-4; 73-2; 74-1; 75-1; 76-2; 77-1; 78-3; 79-2; 80-2; 81-2; 82-2; 83-2; 84-3; 85-3; 86-2; 87-4; 88-3; 89-4; 90-2; 91-2; 92-3; 93-1; 94-2; 95-2; 96-4; 97-1; 98-4; 99-1; 100-1; 101-4; 102-1; 103-2; 104-1; 105-3; 106-3; 107-3; 108-3; 109-1; 110-2; 111-4; 112-4; 113-1; 114-4; 115-1; 116-3; 117-4; 118-4; 119-2; 120-3; 121-3; 122-1; 123-2; 124-3; 125-4; 126-3; 127-4; 128-3; 129-1; 130-4; 131-1; 132-3; 133-2; 134-1; 135-4; 136-2; 137-3; 138-4; 139-1; 140-1; 141-1; 142-2; 143-4; 144-2; 145-2; 146-1; 147-2; 148-1; 149-2; 150-4.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీసర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది)**